## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 111

# అన్ని యుగములలో యున్న క్రీస్తు

## Christ In All Ages

హెబ్రీ 13:8 యేసు క్రీస్తు నిన్న, నేడు, యుగయుగములకును ఒక్కటేరీతిగా యున్నాడు".

దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమిచెప్పియున్నాడో వినండి:

"అన్ని యుగములలో గుర్తింపబడిన క్రీస్తు". అను అంశము మీద నేను మాట్లాడ గోరుచున్నాను. ఏలయనగా ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒక్కటేరీతిగా యున్నాడని. బైబిలు చెప్పుచున్నది. అన్నియుగములలో క్రీస్తు యొక్క గుర్తింపు.

ఇప్పుడు, ఆయన వాక్యమైయున్నాడు. ఆయన ఆ యుగమునకు గుర్తింపబడిన వాక్యమై యున్నాడు. ఇప్పుడు, ఈ దినమునయున్న ప్రజలతో యున్న ఇబ్బంది ఏమనగా, సరిగ్గా యేసు వచ్చియున్నప్పుడు కనుగొనియున్నట్లుగా, వారు మరొక యుగము యొక్క కన్నులు మిరిమిట్లుగా చేయు భీతిగొలుపు వెలుగులోయున్నారు. ఆయన యుగములో సంభవించియున్న దానిని వారు మరచిపోయినవారై ధర్మశాస్త్రము యొక్క భీతిగొలుపు వెలుగులో వారు జీవించుటను ఆయన కనుగొన్నాడు. (లూకా 19:41-44).

ఈ రోజును యున్న ఇబ్బంది ఏమిటో నీకు తెలుసా? లూథరన్ వారితో యున్న ఇబ్బంది ఏమైయున్నది? బాగుంది, కారణము వారు లూథరు యుగము యొక్క వెలుగులో వారు జీవించుచున్నారు (రోమా 1:17). జాన్ వెస్లీ శుద్ధీకరణము యొక్క రహశ్యమును కనుగొన్నప్పుడు, (యోహాను 17:17-19), వారు దానితో వెళ్ళలేకపోయారు, కారణము వారు లూథరు యొక్క వెలుగులో జీవించుచున్నారు.

పెంతికొస్తువారికి ఏమి సంభవించియున్నది? ఎందుచేత, వెస్లీ సంఘము ఎంతగానో శాఖగా మారిచివరకు వారు మరొక యుగము యొక్క కళ్ళుమిరిమిట్లుగా చేయు భీతిగొలుపు వెలుగులో వారు జీవించుచున్నారుబీ వెస్లీ యుగములో, పెంతికొస్తు వారి మీద పరశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము క్రుమ్మరించబడినపుడు (అ?కా? 2:1-

20). చూడండి, వెస్లీ ఏమి చెప్పియున్నాడో దానిమీద వారు జీవించుచున్నారు; శు ద్ధీకరణము, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మమును, వరములయొక్క పునరుద్ధరణను నమ్ముట వారికి కఠినముగా యుండెను. వారు మరొక యుగము యొక్క మిరిమిట్లుగా చేయు వెలుగులో జీవించుచుండిరి.

యేసు వచ్చియున్నప్పుడు వారు దానినే చేయుచుండిరి. “మేము మోషేను కలిగి యున్నామని చెప్పిరి”.

ఆయన అన్నాడు, “మీరు మోషేను ఎరిగియుంటే, మీరు నన్ను ఎరుగుతారు. (లూకా 24:27), మోషే నన్ను గూర్చి వ్రాసియున్నాడు. లేఖనములను పరిశోధించండి, ఏలయనగా వాటియందు నిత్యజీవమున్నదని మీరు నమ్ముచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి (యోహాను 5:39), అప్పుడు తప్పక యుండవలసిన లేఖనమును అదేయై యున్నది; దేవుడు తన్ను తాను గుర్తింపచేసుకొను చున్నాడు, ఆ యుగము యొక్క లేఖనమునకు అనువాదము నిచ్చుచున్నాడు. మరియు అది ఎల్లప్పుడు క్రీస్తుయై యున్నాడు. అది ప్రతి యుగములోయున్న క్రీస్తుయై యున్నాడు. ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒక్కటే రీతిగా యున్నాడు.

ఇప్పుడు, పెంతికొస్తు సోదరులు పెంతికొస్తు యుగము యొక్క మోసపు వెలుగులో (తె॥త॥దారుడు) జీవించుచున్నారని మనము కనుగొంటాము, మరియు వారు ఇంకనూ దానిని పోగొట్టుకొనుచున్నారు. వారు దానిని దాటిపోయి యుండగా, వారు ఇంకనూ పెంతికొస్తు యుగమును అనువదించుటకు ప్రయత్నము చేయుచున్నారు. మనము ఎత్తబడు కాలము ముందుకు పైకి జీవించుచున్నాము, ఏలయనగా అంత్యకాలము వచ్చుచున్నది. అయితే ఆ విధానములోనే మనుషులు ప్రవర్తిస్తారు. మనము ప్రతి యుగమునకు కేటాయించబడిన లేఖనమును (తె॥త॥దారుడు) కలిగియున్నాము. బైబిలు ఆవిధముగా కేటాయించియున్నది, మరియు ఆ మార్గములోనే మనము దానిని కలిగియుండవలసి యున్నాము. ఆ విధానములోనే అది యుండవలసి యున్నది. (1)

నీతీకరణము లూథర్ క్రింద, దానియొక్క కాలమును సేవించియున్నది, తరువాత అది వెస్లీ ద్వారా శుద్ధీకరణముగా యుండవలసియున్నది, అది పరిశు

ద్ధాత్మ యొక్క బాప్తిస్మముగా మారువరకు, వెస్లీ యొక్క శుద్ధీకరణము దాని కాలమును రక్షించి యున్నది; చివరకు పరిశుద్ధాత్మడే (అది, ఒకే దేవుడు), సంఘముతో ఏకీభవించును, మరియు సంఘము క్రీస్తుతో ఏకీభవించును, మరియు అది, బైబిలులో ఆయన ఏమి వాగ్దానము చేసియున్నాడో, అది యేసుక్రీస్తును భూమిమీద ప్రతిబింబిస్తుంది (2 కొరింధీ 3:2-3), మీరు దానిని నమ్మలేరు. నేను మీరు దానిని నమ్మునట్లు చేయలేను. వాక్యమునకు మాత్రమే నేన భాద్యుడనై యున్నాను. (2)

అయితే మనము ఇప్పుడు, తల యొద్దకు, తలరాయి నొద్దకు వస్తాము. "కృప, కృప!" అని తలరాయి కేకలు వేసినది (జెకర్యా 4:7). మరణము నుండి మరియు సిద్ధాంతము నుండి దాటి, సజీవుడైన దేవుని యొక్క సజీవమైన వాక్యములోనికి వచ్చియున్నాము. యుగము కొరకైన దేవుడు సిద్ధపర్చిన ఒకే ప్రణాళిక. దేనినైనా సజీవముగా చేయుటకుగాను, ఒక నిప్పురవ్వ రాజబెట్టినట్లుగా, వాక్య యుగములోని ఆయన యొక్క కుమారులు బ్రతికించబడి యున్నారు; మరియు ఇప్పుడు పరలోకపు స్థలములలో కూర్చొని యున్నారు (జరుగుచున్న కాలము), ఇదివరకే వారు సజీవులై వాక్యములో ప్రతి వాగ్ధానము నకు అర్హులైయున్నారు. అలాగైతే అది ఏమిచేస్తుంది? నీవు దేవుని యొక్క జన్యువులో భాగమైయున్నందున, వాక్యములో ఒక భాగమైయున్నదందున, దేవుని యొక్క వాక్యములో ఇతరులు భాగమై యున్నందున, ఏకముగా కూర్చొనియుండి, క్రీస్తు యొక్క పూర్తి శరీరమును ప్రత్యక్షపర్చు చున్నారు. ఏలయనగా మీ మధ్య పులిసినది ఏదియు యుండరాదు, పులిసిన పిండి ఏదియు మీ మధ్య యుండరాదు, కేవలము వాక్యము మాత్రమే యుండాలి, ఆయన ఎక్కడ తన నామమును యుంచియున్నాడో, (ఎఫెసీ 2: 6) ఆ ద్వారమునొద్ద పరలోకపు స్థలములలో కూర్చొండియున్నాముబీ క్రీస్తు యేసు. (3)

మారనిదేవుడు, మారని గుణశీలములతో, ఆయన యొక్క గుణశీలములు ఒకేరీతిగా నిలిచియుంటాయి. ఆయన తనయొక్క గుణశీలమును మార్పుచేయడు. ఆయన దానిని చేయలేదు. ఏదైనను ఆయన యొక్క గుణశీలముల ద్వారా తెలియపర్చబడుతుంది. (లూకా 24:28-32).

గుర్తుంచుకోండి, నీవు నీయొక్క గుణలక్షణములచేత గుర్తించబడతావు, మరియు దేవుడు ఆయన యొక్క గుణలక్షణముల ద్వారా గుర్తించబడతాడు. ఆయన మలాకీ 3:6లో చెప్పియున్నాడు, “యెహోవానైన నేను మార్పులేనివాడను” చూడండి? ఆయన పరిపూర్ణముగా మారనివాడు. ఆయన యొక్క గుణలక్షణములు ఒకేరీతిగా యున్నాయి. ఒక యుగము యొక్క అంతములో భూమిమీద ఆయన ప్రత్యక్షమైన ప్రతిసారి, ఆయన ఎల్లప్పుడు ఒక మనిషిని పరిశుద్ధాత్మతో అభిషేకించి పంపి యున్నాడు, క్రీస్తు. పరిశుద్ధాత్మయే క్రీస్తుయై యున్నాడు, అభిషేకించబడిన, వాక్యము. మరియు అది బయలు వెళ్ళియున్నది, మరియు అది ఆ యుగము యొక్క మాటలను గుర్తింప చేయుటకు వస్తుంది. దేవుని యొక్క వాక్యము ప్రవక్తల యొద్దకు వస్తుంది (బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది, ఆమోసు 3:6-7), మరియు ఆ యుగమును గుర్తింపచేస్తుంది. చూడండి? మానవునికి బయట ఆయన ఏమియు చేయలేదు. ఏం ఇప్పుడు, ఆయన ఒక గుంపుతో దానిని చేయలేదు. నీవు దానిని చేయలేవు. అది ఎన్నడూ ఆలాగు జరిగియుండలేదు. ఆయన ఎన్నడూ ఒక గుంపును వాడుకొనలేదు, ఎన్నడూ వాడుకొనలేదు. ఆయన ఒకే వ్యక్తిని వాడుకొనును. ఇశ్రాయేలు ఒక దేశముగా రక్షించబడి యున్నది (జెకర్యా 12:10-14; 13:1-9), అయితే నీవు ఒక వ్యక్తిగా రక్షించ బడతావు (ప్రకటన 3:20). ఒకే వ్యక్తితో ఆయన పనిచేస్తాడు. కనీసము మోషేను మరియు ఏలీయాను ఒకేసారి ఆయన కలిగియుండలేదు. ఒకేసారి ఆయన యోహానును మరియు యేసును కలిగియుండ లేదు. ఆయన ఎల్లప్పుడు ఒకే వ్యక్తిని తీసుకొంటాడు, కారణము ఆ ఒకే వ్యక్తిని ఆయన తనయొక్క దైవిక చిత్తములోనికి తీసుకొంటాడు.

ప్రవక్తయైన యోసేపు దినములవైపు చూడండి, యేసు ఎలా పరిపూర్ణముగా యోసేపులో గుర్తింపబడ్డాడో. అతడు జన్మించియున్నాడు, తండ్రి చేత ప్రేమించబడి యున్నాడు, “ ఏ కారణము లేకుండా తన సోదరులచేత ద్వేషించబడి యున్నాడు. అయితే వారు ఆయనతో చేయునది ఏమియు లేకుండెను మరియు అతడు దర్శనములు మరియు అలాటివాటిని చూసినందున వారు అతనిని ద్వేషించిరి (ఆది 37:12-35, 41:1-46).

అయితే అతనిలోని గుణశీలములే క్రీస్తులో యున్నట్లుగా చూపబడినవి. యోసేపు. ఒక ప్రవక్తయైయున్నాడు. ఆ యుగమునకు అతడు ఒక ప్రవక్తగా పుట్టియున్నాడు. అది. ఖచ్చితముగా నిజము. ఇప్పుడు, దేవుడు తన గుణ లక్షణములను యోసేపులో ప్రదర్శించినట్లుగా మనము కనుగొంటాము.

ఇప్పుడు, మోషే వచ్చినపుడు, అతడు నోవహు యొక్క వర్తమానమును తీసుకొనలేదు. అలాగుననే నోవహు మోషే వర్తమానమును తీసుకొనలేదు. అలాగుననే యెహోషువ వారిలో ఎవరి వర్తమానమును తీసుకొనలేదు. ఒక్కొక్క యుగమునకు ఒక్క వర్తమానమైయున్నది. మరియు మనము జీవించుచున్న యుగముతో, ఆ వాక్యము అనువదించబడినపుడు, దేవుడు ఆ వాక్యమును బయటకు మాట్లాడు చున్నాడు. ఆ యుగమునకు ఆ వాక్యమును సిద్ధపర్చు చున్నాడు, దానియొక్క అనువాదమును ఇచ్చుచున్నాడు. అది క్రీస్తులోని దేవుడు ప్రత్యక్షపర్చు ఎ కొనుట, ఏలయనగా క్రీస్తు వాక్యమైయున్నాడు. మరియు వాక్యము ప్రత్యక్షపర్చబడినపుడు, అప్పుడు అది ప్రతియుగములోని క్రీస్తుయైయున్నాడు.

ఆయన దావీదులో యున్నాడు, దావీదు తన సొంత ప్రజలనొద్ద రాజుగా యుండుటకు తృణీకరించబడినపుడు, అతడు కొండమీదికి వెళ్ళియున్నాడు. అతడు తన సొంత ప్రజల యొద్దనుండి బహిష్కరించబడినవాడుగా, ఆ ఓలీవ కొండమీద నుండి వెనుకకు చూసియున్నాడుబీ కొండపైకి వెళ్ళియున్నాడు. పట్టణమువైపు తిరిగిచూసి ఏడ్చియున్నాడు.

(2 సమూ 15). ఎనిమిది వందల సంవత్సరముల తరువాత దావీదు యొక్క కుమారుడు (యేసు, తె!!త!!దారుడు) అదే కొండపై కూర్చొని ఏడ్చుచుండెను. ఏలయనగా తనయొక్క సొంత పట్టణములో అతడు త్రోసివేయబడెను (మత్తయి 23:37; లూకా 19:28-44) (1) ఓ, పాతనిబంధన అంతయూ వారియొక్క జీవితముల ద్వారా యేసును వర్ణించుచున్నది. (4) చూడండి, అది ప్రతి తరములో యున్న క్రీస్తుయై యున్నాడు, అది దావీదులో యున్న క్రీస్తుయై యున్నాడు.

విశ్వాసమును బట్టి మోషే ఐగుప్త ధనము, సుఖభోగములు, గొప్పసంపదల కంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యముగా ఎంచుకొనెను (హెబ్రీ 11:23-

27), మరియు అతడు అరణ్యములో క్రీస్తును వెంబడించెను, అదియే అగ్నిస్తంభమై యున్నది (నిర్గ 13:21- 22బీ 14-24). ఆయన దేవుని నుండి బయలు వెళ్ళిన లోగోస్ యున్నాడు, అదియే క్రీస్తుయై యున్నాడు, అభిషేకించబడినవాడు (1).

మరియు ఇప్పుడు, ఆ యుగములలోని ఒక్కొక్క యుగములో సాధారణముగా ప్రజలు దానిని నమ్ముట వారికి ఇష్టము లేదు, ఏలయనగా వారు వారియొక్క సొంత విధానములో నాటబడిరి. నీవు ఒక మలుపును త్రిప్పుచున్నావు, నీవు ఒక కట్టడమును నిర్మించుచున్నావు, మరియు నీవు అప్పుడు మలుపులోనికి వెళ్ళినపుడు, ప్రతిఒక్కరూ తిన్నగా పైకి పరుగెత్తుచున్నారు (పైకి నిర్మించుచున్నారు. తె?త? దారుడు), ఆ మలుపు తిరుగుట వారికి ఇష్టము లేదు. కాని కట్టడవు ఆ విధానములోనే వెళుతుంది, ఆ విధానములోనే అది వెళుతుందని వాక్యము చెప్పియున్నట్లైతే చూడండి? అక్కడే మనము కాలము యొక్క కూడలులను కలిగియుంటాము. అక్కడే అది కఠినమైనది. అక్కడే మనుషులు దానికొరకు చెమటకార్చి యున్నారు. ఇప్పుడు, గుర్తుంచుకోండి. దేవుడు ఆయన కార్యములు చేయు విధానములో ఎన్నడూ మారడు, ఎల్లప్పుడు లేఖనములగుండా సరిగ్గా ఒకేరీతిగా చేస్తాడు. (5)

నిన్నటి లూథరు యొక్క మన్నా, మెథడిస్టువారికి పనిచేయదు, మెథడిస్టుమన్నా పెంతికొస్తు వారికి పనిచేయదు. పెంతికొస్తువారి మన్నా ఈ దినమునకు పనిచేయదు, నా భావము ఏమిటో మీరు చూడండి? ప్రతిరోజు దినదినము, ప్రతిదినము అది తాజాగా వచ్చియున్నది, మరియు అలాగుననే సంఘ యుగములగుండా జరిగియున్నది (నిర్గ 16వ అధ్యాయము).

లూథరు యొక్క మన్నా నీతీకరణము యొక్క వర్తమానమై యున్నది. వెస్లీ యొక్క వర్తమానము శుద్ధీకరణము యొక్క ప్రత్యక్షత. పెంతికొస్తు వర్తమానము వరముల యొక్క పునరుద్ధరణయైయున్నది. కాని ఇది చివరి దినము, తలరాయిని పరిచయము చేయుటయై యున్నది, వధువు వృక్షము, అది అన్నిటికి వ్యతిరేఖముగా యున్నది, మరియు ఇంకనూ అది పరిపక్వమైనవారికి అదే వెలుగైయున్నది. (2)

ఏలీయా ఒక దైవజనుడై యున్నాడు. క్రీస్తువలె కాదు, క్రీస్తు అన్నిటిని ఎరిగి యుండెను, కారణము ఆయన దేవుడైయున్నాడు. ఏలీయా దేవునిలో ఒక భాగమై

యున్నాడు. అది ఏలీయాలోయున్న క్రీస్తుయైయున్నాడు. మరియు అది ఆ ఘడియ యొక్క వర్తమానమై యున్నది. ఏలయనగా ఆ ఘడియ కొరకైన ప్రభువు యొక్క వాక్యము ప్రవక్తతో యుండెను.

యేసు ప్రవక్తల అందరి యొక్క సంపూర్ణతయైయున్నాడు (కొలస్సీ 2:9-10). వారిలో ప్రతిఒక్కరూ కేవలము ఆయనను ప్రత్యక్షపర్చియున్నారు, అంతవరకే. యోసేపు మొదలుకొని, ముప్పది వెండినాణెములకు అమ్మివేయబడ్డాడు (తె॥త॥ దారుడు), ప్రతిచోట అతడు క్రీస్తును వర్ణించాడు. ఆలాగుననే మోషేయు చేశాడు. (6)

ఇప్పుడు గమనించండి, యుగముల క్రిందివరకు, ఆయన నిమ్మళముగా దానిని బయటకు ఇచ్చుచున్నాడు, ప్రవక్తల ద్వారా మరియు మాధిరుల ద్వారా ఆయన మెల్లగా మర్మమును విప్పుచున్నాడు. ఇప్పుడు, మనము దానిమీద ఇంకా ముందుకు వెళ్ళవచ్చు... తన్ను తాను వ్యక్తపర్చుకొనుచున్నాడు.

అవన్నియూ ఆయనకు మాదిరిగా యున్నవి (సరిగ్గా మాదిరులలో), అయినను ఇంకనూ మర్మము దాచబడియుండెను. ఆ మనుషులు వారు ఏమిచేయుచున్నారో ఎరుగక యుండిరి. వారు కేవలము ఆత్మద్వారా ఏదోచేయుటకు నడిపించబడు చున్నామని ఎరిగి యుండిరి. ఇప్పుడు దానిని ఆ గొప్ప ప్రత్యక్షత కొరకు, చివరి దినముల వరకు ఆపి పట్టుకొనియున్నాడు కానీ దానిని వ్యక్తపర్చుచున్నాడు. తన్ను తాను మోషేలో వ్యక్తపర్చుకొని యున్నాడు, దావీదు, యోసేపు, ఏలీయా మరియు క్రిందవరకు. మనము ఆ ప్రవక్తలను ఒక్కొక్కరిని తీసుకొని, వారి జీవితములను బయటకు తెచ్చినప్పుడు, అది యేసుక్రీస్తును పరిపూర్ణముగా, ఖచ్చితముగా వ్యక్తపర్చి యున్నట్లు చూపుచున్నది, ఇంకనూ ఆయన తన యొక్క రహశ్యమును పూర్తిగా ఇచ్చియుండలేదు, ఈ చివరిదినములలో దానిని తెలియపర్చు టకు కనిపెట్టు చున్నాడు, ఆయన వాగ్దానము చేసియున్నట్లుగా, అది వ్యక్తపర్చబడుటకు ముందు, సంపూర్ణముగా అర్థముచేసికొనుట కొరకు కనిపెట్టుచున్నాడు. ఆయన సమస్తమును చెప్పివేసినట్లైతే... ఏలయనగా బైబిలు మర్మములతో వ్రాయబడినది; అది మర్మముగా వ్రాయబడి యుండుటను బట్టి, యేసు తండ్రికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించెను (మత్తయి 11:25) (7)

హెబ్రీ 13:8 “ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకేరీతిగా యున్నాడు”... అది ఎల్లప్పుడును దేవుని యొక్క వాక్యమైయున్నది. అది నోవహులో యున్న క్రీస్తుయై యున్నాడు. (అది 7:1,5). అది మోషేలోయున్న క్రీస్తుయై యున్నాడు (నిర్గ 32:32–33). అది ఎల్లప్పుడు క్రీస్తుయొక్క ఆత్మయై యున్నది. మరియు దేవుని వాక్యము యొక్క సంపూర్ణమైన ప్రత్యక్షత, యేసుక్రీస్తు ద్వారా ప్రత్యక్షపర్చబడి యున్నది, దేవుని యొక్క ఆత్మ (హెబ్రీ 1:1–3), (8)

కాబట్టి క్రీస్తును నీ హృదయములోనికి తీసుకొనుము, క్రీస్తు మరియు పరిశుద్ధాత్ముడు ఒక్కటే. పరిశుద్ధాత్ముడు, “క్రీస్తు”, అనగా భావము “అభిషేకించబడినవాడు”. మరియు పరిశుద్ధాత్మయే ఆ అభిషేకమైయున్నది, మరియు నీవే ఆ అభిషేకించబడిన వ్యక్తివి, బిబిచూడండి? అది నీలోని క్రీస్తు నిన్ను అభిషేకించుచున్నాడు. నా భావమును చూడండి?.

అప్పుడు నీవు సరియైన దానిని కలిగియున్నావు. అప్పుడు ఆయన నిన్ను లోపల దేనికొరకు వాడుకోవాలో నిన్ను వాడుకొంటాడు, కారణము నీవు శరీరములో యున్నావు. మరియు ఆ వరములలోదేనికైనను నీవు బద్ధుడవైయున్నావు (1కొరింధీ 12:4–30), కాని చూడండి, ఆ శరీరమునకు బయటఉండి, ఆ వరములలో ఒకదానిని కలిగియుండుట, అది నీకు ఏ మేలును చేయదు (1 కొరింధీ 13:1–3), చూడండి? వాటిపై ఆధారపడవద్దు. పరిశుద్ధాత్ముడు ఒక జీవియై యున్నాడు; అది దేవుడై యున్నాడు, నీలోని దేవుడు, వ్యక్తి, దేవుడే అది నీయొక్క వ్యక్తిత్వమును రాజబెడుతుంది. నీవు మార్పుచెందియున్నావు; నీవు ఒక నూతనసృష్టియైనావు (2 కొరింధీ 5:17). ఏ చిన్న కార్యమైనను అది తప్పుయై యున్నట్లైతే, అది తప్పు అని ఆయన నీకు చెపుతాడు. అప్పుడు నిమ్మళించుము. దానిని చేయవద్దు. “తండ్రీ, నా భావము అదికాదు. నీవు నన్ను క్షమించుము”. చూడండి? అదే పరిశుద్ధాత్ముడై యున్నాడు. (9)

వాక్యము “క్రీస్తు”, అనగా భావము “ఒక అభిషిక్తుడు, అభిషేకించబడిన వాడు”. అలాగైతే తన యొక్క దినమున మోషే క్రీస్తుయై యున్నాడు; అతడు అభిషేకించబడిన వాడు. అతని దినమున యిర్మీయా క్రీస్తుయై యున్నాడు. ఆ దినమునకు వాక్యములో ఒక భాగమును కలిగియున్నాడు.

అయితే యేసు వచ్చినపుడు, ఆయన అభిషేకించబడిన విమోచకుడిగా వచ్చియున్నాడు. మరియు అది మోషే మరియు మోషేలో కలిగియున్నదంతయూ రెండూ, వాక్యమంతయూ, దైవత్వమంతయూ శరీరాకారముగా ఆయనలో యుండెను (కొలస్సీ 2:9-10). ఆ కారణమును బట్టియే దేవాలయపు తెరపూర్తిగా చిరిగెను (మత్తయి 27:45-53), మరియు కరుణాపీఠము పరిపూర్ణముగా బహిరంగపర్చబడినది. ఆయన అభిషేకించబడినవాడై యున్నాడు. (10).

ఇప్పుడు, దేవుడు క్రీస్తుకొరకు ఒక వధువును తయారుచేయుట ప్రారంభించుటను మనము చూస్తాము. కాబట్టి పెండ్లికుమార్తె ఆయనతో మరియు ఆయనలో గుర్తింపబడ వలసియున్నది, ఏలయనగా అది ఆయనలో భాగమైయున్నది. ఇప్పుడు, వధువు ఆయనలో భాగమైయున్నది. ఆ దినము కొరకైన వాక్యము, పెండ్లికుమార్తె ఆ వాక్యములో భాగముగా మారుతుంది, ఏలయనగా అది క్రీస్తుయై యున్నాడు. ఇప్పుడు, మీరు దానిని నమ్ముతారా? మనము క్రీస్తులో యుండవలసి యున్నాము. క్రీస్తులో, మనము క్రీస్తులో భాగముగా యుందవలసి యున్నాము, క్రీస్తుయొక్క భాగము. స్త్రీ ఏమైయున్నది? ఒక పురుషుడు ఒక స్త్రీని తీసుకొన్నప్పుడు, ఆ స్త్రీ అతనిలో భాగముగా యుండవలసియున్నది. వారు ఇక ఎఎ ఎంతమాత్రము ఇద్దరుకాక, వారు ఒక్కటై యున్నారు. మరియు దేవుడు క్రీస్తులో ఒక్కటైనపుడు, "వారు ఒక్కటై యున్నారు. కారణము దేవుడు వాక్యమై యున్నాడు, మరియు వాక్యము శరీరధారి యైనది (యోహాను 1:1-3, 14-18), శరీరము మరియు వాక్యము ఒక్కటైనది. మరియు 'సంఘము క్రీస్తు యొక్క వధువుగా మారినప్పుడు, ఆమె మరియు సువార్తలు ఒక్కటే. (11)

Reference :

[1] "Identified Christ of All Ages" (64-0401), par.4, 13-16, 18, 38, 40.

[2] "There Is A Man Here That Can Turn On The Light" (63-1229M), par. 187, 162

[3] "God's Only Provided Place of Worship" (65-1128M), par.262-263

[4] "Dakest Hour, Then Jesus Comes Along" (55-1114), par. 15

[5] "Jesus Is Identified The Same" (64-0415), par.41

6] "Jesus Came And Called" (64-0213), par. 53-54

[7] "Christ Is The Mystery of God Reavealed" (63-0728), pg. 30-33

8] "Turn On The Lighth (64-0125), par. 29.

[9] "Questions & Answers (64-0830M), COD pg. 1079.

[10] "Unveiling of God" (64-0614M), par.186-187

[11] "Identified Masterpiece of God" (64-1205), par.68.

Spiritual Building - Stone No.199 from the Revealed Word of this hour, compiled by : Gerd Rodewald, Friendenstr. 69, D-75328 | Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718 (First Print : July 2015. 1000 copies))